నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

ఆదివారం | 25 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం



విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని.. కష్టపడి పట్టుదలతో చదవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని ఎల్గోయి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 5వ తరగతి విద్యార్థులు డీఈవోగా అశ్విని, ఎంఈఓగా తాప్సిక, ప్రధానోపాధ్యా య ులుగా సంగమేశ్వర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌గా డి.శృతి, ఉపాధ్యాయులుగా అశ్విని, స్వప్న, దివ్యశ్రీ, ఐశ్వర్య, వర్ష, శ్రీవల్లి, మహెక్, రెహనా, శ్రావణి, మధు, సమీరా, వరుణ్ సందేశ్, బన్నీ,ఆరిఫ్,అజిత్ కుమార్, స్యంసాన్, రాజు, కిరణ్ కుమార్ వ్యహరించి.. చక్కని ప్రదర్శన కనబరిచారు. విజేతలకు మొదటి రెండో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపా ధ్యాయులు బుచ్చయ్య ఉపాధ్యాయులు, శ్యామ్, తుకారాం, అపర్ణ, రవికుమార్, పాండు, హనుమంతు విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్‌కమిటీ చైర్మెన్‌గా దామోదర్ రాజనర్సింహ

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-జోగిపేట



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ట్రెజరీల నుంచి జీతం అందుకుంటున్న సిబ్బందికి సంబంధించిన జీవో 317 సమస్యలపై స్టడీ చేసి.. వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శనివారం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతాకుమారి జీవో (నెం. 292)ను జారీ చేసింది. ఈ కమిటీకి చైర్మెన్‌గా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ చైర్మెన్‌గా ఈ కమిటీలో మంత్రులు శ్రీధరాబాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా నియమించారు. జీవో 317తో తలెత్తిన సమస్యలు, ఉద్యోగులు-ఉపాధ్యాయుల అభిప్రాయాలు, గతంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలు, ఇకపైన సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలు.. ఇలాంటి అనేక అంశాలను స్టడీ చేసి తగిన సిఫారసులతో పాటు నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీకి సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఈ కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చే నివేదికకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

జనంలేని.. సంకల్ప సభలు



- గ్రూపు తగాదాలతో ఐక్యత లోపించిన బీజేపీ
- పేలవంగా పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్ సభలు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేల ఓటమి
- మోడీ గాలిపై బీజేపీ ఆశలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



బీజేపీ విజయ సంకల్ప యాత్ర సభలు జనం లేక వెలవెలబోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల దృష్టా క్లస్టర్స్ వారిగా చేపట్టిన సంకల్ప యాత్రల్లో భాగంగా మెదక్ పార్లమెంట్‌లో కూడా యాత్ర సాగుతోంది. హైదరాబాద్ నుంచి బయలుదేరిన యాత్ర మెదక్ పార్లమెంట్ పరిధిలోని పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్‌లో కొనసాగింది. మిగతా నాలుగు అసెంబ్లీ నియోకజవర్గాల్లోనూ యాత్ర జరగనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత చేపట్టి పెద్ద కార్యక్రమం సంకల్ప యాత్ర అయినప్పటికీ కార్యకర్తలు సైతం జోష్‌గా పాల్గొంటున్న పరిస్థితిలేదు. మూడు జిల్లాల్లోనూ పార్టీలో గ్రూపుతగాదాల వల్ల ఐక్యతా లోపం కనిపిస్తుంది. మరో పక్క యాత్రకు రఘునందన్‌రావు నాయకత్వం వహిస్తుండడంతో ఎంపీ టికెట్ ఆశిస్తున్న మిగతా ఆశావహులెవ్వరూ యాత్రకు సహకరించట్లేదనిపార్టీ శ్రేణులు చెబుతున్న మాట.

కార్నర్ మీటింగ్‌లకు కానరాని జనం

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర సందర్భంగా నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్‌లకు జనం లేని పరిస్థితి ఉంది. పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గాల్లో జరిగిన సభల్లో బీజేపీ నాయకుల అడావుడి తప్ప కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు కనిపించిన పరిస్థితిలేదు. శనివారం గణేష్ గడ్డ నుంచి బైక్ ర్యాలీగా సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చారు. వాహనాల సందడి, రాముని రథం, శివాజీ వేషధారణ తప్ప జనం నుంచి స్పందన కనిపించలేదు. ఇటీవల అయోధ్యలో రామునికి ప్రాణప్రతిష్ట చేసిన సందర్భంగా నిర్వహించిన అక్షింతల యాత్రకు కలిసొచ్చిన సెంటిమెంట్ మాదిరే బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రకు సైతం తోడవుతుందని బావించిన బీజేపీ నాయకులకు నిరాశ తప్పట్లేదు. విజయ సంకల్ప యాత్ర పక్కా రాజకీయ కార్యక్రమం కావడంతో జనం ఆ తేడాను గమనించి దూరంగా ఉంటున్నారని చెప్పక తప్పదు.

దూరంగా ఉంటున్న ఆశావహులు..

మెదక్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న పలువురు ఆశావహులు విజయ సంకల్ప యాత్రకు దూరంగా ఉంటున్నారు. ఎంపీ టికెట్ కోసం చాలా మంది పోటీ పడుతున్నారు. సంగారెడ్డి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఆయన్ను అధ్యక్ష పదవి నుంచి తొలగించి అంజిరెడ్డి సతీమణి గోదావరికి అప్పజెప్పారు. దీంతో నరేందర్‌రెడ్డి అనుచరులంతా గోదావరికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఆమెతో పాటు భర్త అంజిరెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు కాకుండా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసినట్లు నరేందర్‌రెడ్డి గ్రూపు ఆరోపిస్తుంది. గోదావరి తన అనుచరులతో మండల, పట్టణ, జిల్లా కమిటీలు వేసుకోవడంతో ఆమెకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లందరూ అధిష్టానానికి పిర్యాదు చేశారు. గోదావరి యాత్రకు నాయకత్వం వహిస్తుండడంతో ఆమె వ్యతిరేకులంతా దూరంగా ఉన్నారు. ఇక సిద్దిపేట నుంచి కూడా మరో నాయకుడు ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఆయన సైతం గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాకలో జరిగే యాత్రకు ఏ మేరకు కలిసొస్తారో చూడాలి. సంకల్ప యాత్రలో లింగంపల్లిలో జరిగిన సభలోనే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్విన్‌కుమార్ చౌబే పాల్గొన్నారు. సంగారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గాల్లో మాత్రం మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఒక్కరే లీడ్ చేశారు. రఘునందన్‌రావు తనకే టికెట్ వస్తున్నట్లుగా యాత్రను లీడ్ చేయడంతో మిగతా ఆశావహులెవ్వరూ కలిసి రావడంలేదని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

గత ఎన్నికల్లో చేదు ఫలితాలు..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి చేదు ఫలితాలొచ్చాయి. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలుండగా అన్నిట్లోనూ బీజేపీ ఓడిపోయింది. పైగా గజ్వేల్‌లో ఈటెల రాజేందర్, దుబ్బాకలో రఘునందన్‌రావు ఇద్దరు కూడా ఎమ్మెల్యేలుగా ఉండి కూడా ఓడిపోయారు. మిగతా ఐదునియోజకవర్గాల్లో చెప్పుకోదగిన ఓట్లు సాధించలేదు. మూడో నాల్గో స్థానానికి పరిమితమయ్యారు. పటాన్‌చెరులో బీఎస్పీ అభ్యర్థి నీలం మధు కంటే కూడా బీజేపీ అభ్యర్థికి తక్కువ ఓట్లు వచ్చాయి. సిద్దిపేట, మెదక్, నర్సాపూర్‌లో పోటీ చేసిన అభ్యర్థుల పరిస్థితి కూడా అంతే. ఇక 2019 పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీజేపీకి రెండు లక్షల ఓట్లే వచ్చాయి. గతంలోనూ రఘునందన్‌రావు ఎంపీగా పోటీ చేశారు. అంతకు ముందు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి కలిసొస్తుందని బావించినా చేదు ఫలితమే చవిచూశారు. ఈ సారి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి ఎంపీ ఎన్నికల్లో కనిసొస్తుందని ఆశపడుతున్నా అది ఏ మేరకు నెరవేరుతుందో వేచి చూడాలి.

నీళ్లకోసం అధికారుల కాళ్లు మొక్కిన ప్రజలు



- నెలలుగా నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం ఆవేదన

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని కపూర్‌నాయక్ తాండా గ్రామపంచాయతీ పరిధిలోని దుద్యా నాయక్ తాండాలో గత కొన్ని నెలలుగా నీటి సమస్య వేధిస్తోంది. దాంతో ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. విసిగిపోయిన గిరిజనులు రోడ్డుపై బిందెలతో శనివారం బైఠాయించారు. నీళ్ల సమస్య తీరేదాకా లేచేది లేదని బీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలిసిన మిషన్ భగీరథ డీఈ రుహినా తస్కీన్, ఏఈ మౌనిక అక్కడికి చేరుకొని సమస్యపై ఆరా తీశారు. దాంతో గిరిజన మహిళలంతా డీఈ కాళ్లపై పడి నీళ్లందించాలని వేడుకున్నారు. నీళ్లు లేక ఊళ్లో యువతీ, యువకులకి పెళ్లిళ్లు కూడా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎన్నోసార్లు మిషన్ భగీరథ అధికారులకు విషయాన్ని తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. అందుకే బిందెలతో ధర్నా కార్యక్రమం చేపట్టామని గిరిజన మహిళలు తెలిపారు. దీనిపై పై అధికారులు స్పందించి నీటి సమస్య మరోసారి పునరావృతం క్లియర్ చేయాలని గిరిజనులు కోరారు. ఈ కార్యక్రమంలో మాలోతు లలిత, వాలి, యాదమ్మ, నిలా, సాగరిక, ప్రమీలా, విఠల్, రవి, ఫర్మ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో భార్యను హతమార్చిన భర్త

నవతెలంగాణ-వర్గల్



(ఫైల్)

మద్యం మత్తులో కట్టుకున్న భార్యనే భర్త హతమార్చాడు. ఈ ఘటన మండలంలోని తునికి ఖల్సా గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండగల్ల నాగమణి (36), కృష్ణ దంపతులు వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొద్దిరోజులుగా కృష్ణ మద్యానికి బానిసై భార్యను హింసిస్తున్నాడు. మృతురాలి తండ్రి తన కూతుర్ని అల్లుడు హింసిస్తున్నాడని ఇంటికి తీసుకెళ్లాడు. ఇటీవల నాగమణి మళ్ళీ అత్తవారి ఇంటికి రావడంతో.. కృష్ణ మద్యం సేవించి తిరిగి వేధించసాగాడు. ఈ నేపథ్యంలో శనివారం రోజున మద్యం మత్తులో నాగమణిని హతమార్చాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు గౌరారం ఎస్ఐ విజయభాస్కర్ తెలిపారు.

గీతం స్కాలర్ ఆయేషా బేగంకు పీహెచ్‌డీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని కె.ఆయేషా బేగంను డాక్టరేట్ వరించింది. 'ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ ద్వారా జీనమాత్రికలలో ఎంపిక చేసిన ఔషధాల జీవ విశ్లేషన సద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, ఫార్మకోకైనటిక్ అధ్యయనంలో దాని పనితనంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పిం చారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ గుర్తింపును ఉపయోగించి మానవ ప్లాస్మా లోని ఫెడ్రాటినిబ్, పెక్సిడర్టినిబ్, ఉపాదాసిటినిబ్ అనే ఎంపిక చేసిన ఔషధాల కోసం ప్రస్తుత పరిశోధన లక్షించినట్టు తెలిపారు. అభివృద్ధి చెందిన, ధృవీకరించిన పద్ధతుల నుంచి పొందిన ఫలితాలు అధికస్థాయి సున్నితత్వం, నిర్దిష్టత, ఎంపిక, పునరుత్పత్తి, చాలా వేగవంతమైన తొలగింపు, కోలుకోవడం వంటివి గత పద్ధతులతో పోల్చినప్పుడు తక్కువ ప్రభావంతో స్థిరత్వాన్ని చూపాయన్నారు. ఈ నూతన విస్తృత అధ్యయనం మానవ ప్లాస్మాలో ఎంపిక చేసిన ఔషధాల కోసం వినూత్న పద్ధతిని రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎ స్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, విశాఖపట్నం ఫార్మసీ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఆయేషా బేగంను అభినందించారు.

ఎస్‌వీకే ఆధ్వర్యంలో నేడు సైన్స్ డే కార్యక్రమాలు

నవతెలంగాణ-జహీరాబాద్



ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని నేడు(ఆదివారం) శ్రామిక్ విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ ఆధ్వర్యంలో సైన్సు ప్రాజెక్టు పోటీలు నిర్వహి స్తున్నట్టు ఆ ఎస్‌వీకే కార్యదర్శి డాక్టర్ శివ బాబు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఇన్నోవేషన్స్ ఫర్ బెటర్ లివింగ్ అన్న అంశంపై ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. స్థానిక గవర్నమెంట్ హైస్కూలలో నేడు ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే ఈ పోటీల్లో 27 స్కూల్స్ విద్యార్థులు పాల్గొంటారన్నారు. జూనియర్ 6, 7 తరగ తులు, సీనియర్ 8,9,10 తరగతులు కేటగిరిల్లో మొత్తం 130 ప్రాజెక్టులు ప్రదర్శిస్తారన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రొఫెసర్ డా.వి. రాధికాదేవి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్, హ్యుమానిటీస్, మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్ స్టిట్యూ ట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ ప్రొఫెసర్ డా.డి.కాశీనాథ్, కెమిస్ట్రీ విభా గాధిపతి, యన్ఐటీ, వరంగల్ వారు హాజరవుతార న్నారు. విజేతలకు సర్టిఫికెట్, మెమెం టో అందజేయనున్నట్టు తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపెంట్ సర్టిఫి కెట్ అందజేస్తా మన్నారు. కాబట్టి సైన్సు పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు, మేధావులు, ప్రజలు ఈ ప్రాజెక్టులను వీక్షించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. భావితరాలకు ఉపయోగపడేలా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చడమే తమ లక్ష్యమన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఘన సన్మానం



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ ఇటీవలే బదిలీపై నల్గొండ జిల్లా నకిరేకల్‌కు వెళ్ళారు. ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు శనివారం ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించి.. ఆయన్ను ఘనంగా సన్మానించారు. మండలానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీడీవోడీ ఉమాదేవి, ఎంపీఓ దయాకర్ రావు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రేమ విఫలమై.. యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-పటాన్‌చెరు



తాను ఇష్టపడిన అమ్మాయి.. తనను ప్రేమించడం లేదని మనస్తాపంతో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన పటాన్చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ జిల్లాకు చెందిన కార్తీక్ బర్మన్ (22) గత కొద్ది రోజుల క్రితం స్థానికంగా ఉన్న అపర్ణ వర్క్‌షాప్‌లో వర్కర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా తన సొంత ఊరులో తాను ప్రేమించే అమ్మాయి తన ప్రేమను తిరస్కరించిందనే బాధతో మనస్తాపం చెంది శుక్రవారం రాత్రి 11:30 గంటల సమయంలో రూము నుంచి బయటికి వచ్చి తను పని చేసే వర్క్‌షాపు వెనకాల ఖాళీ స్థలంలో ఉన్న చెట్టుకు బెల్టుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బంధువు బోనమాలి వర్మన్ ఫిర్యాదు మేరకు ఎస్సై ఆసిఫ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లోక్‌సభ అన్ని స్థానాల్లో బీజేపీ ఒంటరిగా పోటీ

ఎవ్వరితో పొత్తులుండవు : మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు తెలిపారు. బీజేపీ సంకల్పయాత్ర శనివారం సంగారెడ్డికి చేరిన సందర్భంగా గణేష్ గడ్డ వద్ద గల గణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీతో ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సభలో దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కారు, కమలం ఒకటని దుష్ప్రచారం చేయడంతో అసెంబ్లీలో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. తెలంగాణలోని 17 లోకసభ స్థానాల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తదని.. ఎవరితో పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. దుశప్రచారాలు నమ్మొద్దని జిల్లా ప్రజలకు కోరారు. గతంలో లోకసభ ఎంపీగా బీజేపీ ఆలే నరేంద్ర గెలిచిన గడ్డ ఇది అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి సంగారెడ్డిని అభివృద్ధి చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే మామిడిపల్లి నుంచి నారాయణఖేడ్ వరకు రోడ్డు పడిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి.. నేటికీ అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ మామిడి రాజు, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, కొండపురం జగన్, విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

కేతకీ కీర్తి ఎల్లలు దాటాలి

- జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష
- జహీరాబాద్ ఆర్డీవో రాజు

నవతెలంగాణ-ఝరాసంగం



సంగారెడ్డి జిల్లాలో దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కీర్తి ఎల్లలు దాటేలా మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలను అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జహీరాబాద్ ఆర్డీఓ రాజు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివా రం కేతకి ఆలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో మహాశివరాత్రి జాతర మహోత్సవాల్లో భాగంగా కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీయేడు నిర్వహించే ఏర్పాట్లు కాకుండా ఇంకేమైనా మెరుగైన సేవలు భక్తులకు అందించ గలమా అనే అంశాలపై ఆయా శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఆవరణలో పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సౌకర్యం లాంటి మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ శాఖ అధికారులకు ఆదేశించారు. పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ లేకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖ వారు ముందస్తుగా ఇల్లీగల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఆలయ పరిస రాలన్నీ చక్కటి విద్యుత్ లైటింగ్ అలంకరణతో ఏర్పాటు చేయాలని, జాతరకు సంబంధించి ఎప్పటి కప్పుడు సమాచార సేకరణ, డ్యూటీలో ఉండే సిబ్బందికి ఐడి కార్డుల జారీ, పరిసర దుకాణాల్లో వస్తువుల అమ్మకాలపైనిగా, భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు, శివ భక్తులకు ప్రత్యేక క్యూ లైన్, బార్కేడింగ్స్ సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ప్రత్యేకించి మహాశివరాత్రి, రథోత్సవం రోజున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాలకు గత సంవత్సరం డీఎంఎఫ్‌టీ నుండి పది లక్షలు అందించారాని.. ఈ సంవత్సరం కూడా ప్రత్యేక నిధు లు కేటాయించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వినీల-నరేష్, ఎంపీపీ దేవదాస్, మండల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు హనుమంతరావు పాటిల్, ఆలయ మాజీ చైర్మన్ వెంకటేష్, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుధాకర్, ఎస్సై రాజేందర్ రెడ్డి, ఏడిప బిక్షపతి, ఈవో శశిధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గీత కార్మికుడి కుటుంబానికి అండగా టాడి కార్పొరేషన్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు గౌండ్ల రాములు గౌడ్ ఈతచెట్టుపై కల్లుగీస్తూ ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడి మృతి చెందాడు. దాంతో ఆయన దహన ఖర్చుల నిమిత్తం రూ.25000 టాడి కార్పొరేషన్ నుంచి మంజూరు కాగా.. సంబంధిత చెక్కును శనివారం సంగారెడ్డి బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జగదీష్, కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్‌లు రాములు గౌడ్ భార్య యాదమ్మకి అందజేశారు. వెంటనే స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ చైర్మెన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంకు, టాడి కార్పొరేషన్ ఎండీ.ఉదయ్ ప్రకాష్‌కి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి, సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్‌కి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లుకి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్‌కి మృతుని కుటుంబ సభ్యులు, కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, నాయకులు కుమార్ గౌడ్, సాయి గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు గోవర్ధన్, జాంగిర్ పాల్గొన్నారు..

ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉద్యమించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సమస్యల పరిష్కారానికి ఆటో డ్రైవర్లు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మానిక్ స ఊచించారు. నారాయణ ఖేడ్-రాయిపల్లి ఆటో డ్రైవర్లు సీఐటీయూ అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా శనివారం నారాయణఖేడ్‌లో రాయిపల్లి రూట్ ఆటోల అడ్డా వద్ద సీఐటీయూ జెండాను మాణిక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు సామాజిక భద్రత పథకాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది పని ఒత్తిడితో అనారోగ్యానికి గురవడంతోపాటు.. ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని.. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేరళలో అమలు చేస్తున్న సంక్షేమ బోర్డు విధానాలను పరిశీలించి తెలంగాణలో కూడా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యాక్ట్-2019 ద్వారా.. చిన్న చిన్న పొరపాట్లకు కూడా వేలాది రూపాయలు జరిమానాలతో పాటు డ్రైవర్లను జైలు కూడా పంపేలా శిక్షలు అమలు చేస్తూ.. డ్రైవర్లకు జీవించే పరిస్థితి లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. పర్మిట్ ఇవ్వడం, ఫైనాన్స్, 15 ఏండ్లు దాటిన వాహనాల స్క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం పెంపుదల టోల్ చార్జీల పెంపు వంటివి చట్టం ద్వారా అమలు చేయడం విడ్డూరమన్నారు. భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) 106(1)(2)ను రద్దు చేయాలని.. ఈ బస్ స్కీం వలన నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు బాబురావు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రానున్న రోజుల్లో ఆటో కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ నారాయణఖేడ్ నాయకులు అరుణ్, సతీష్, మోషప్పా, శ్రీను, కాన్సిరాం, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు మాణిక్యం, ఉపాధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి ఆకాష్, సహాయ కార్యదర్శి దేవదాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విట్టల రావు, కోశాధికారి బలరాం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్లాట్ బుక్ చేసుకున్నా.. రిజిస్ట్రేషన్ చేయట్లే

తహసీల్దార్ కార్యాలయంలో బాధితుల ఆందోళన

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



స్లాట్ బుక్ చేసుకున్నా.. తమ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేయట్లేదని పలువురు భూ బాధితులు శనివారం నాగిలిగిద్ద తహసీల్దార్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగినా తమ స్లాట్‌లను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్లాట్ బుక్కు అయినా రిజిస్ట్రేషన్ కావడం లేదని.. ఆఫీసుకు చెప్పులరిగేలా తిరుగుతున్న అధికారులు ఒక గుంట ఉన్నదనే సాకుతో రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు తిరిగినాఅధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

పైసా లేనిదే.. ఫైలు ముందుకు పోదు?

నియోజకవర్గంలోని నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, కల్హేర్ మనూర్, నాగిలిగిద్ద, కంగ్టి మండలాల్లో ముడుపులు చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగుతున్నదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు రూ.3,000 నుంచి 4000 వరకు వసూలు చేస్తున్నారని పలువురు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. తహసిల్దార్ టేబుల్ కింద పేపర్‌లో పెట్టి ముడుపులు ఇస్తేనే పనులు జరుగుతాయని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

దబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్లు చేయడం దారుణం : సీపీఐ(ఎం) ఖేడ్ ఏరియా కార్యదర్శి మాణిక్

నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో భూమి కొనుగోలుకు స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ.. డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్లు చేయడం దారుణం. సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

సంయుక్త పాఠశాలను సీజ్ చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



ఇంటర్నేషనల్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేసిన సంయుక్త స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలని.. విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసిన యజమాన్యంపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేఖకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా సంయుక్త స్కూల్ యజమాన్యానికి సహకరించిన మండల అధికారి భీమ్‌సింగ్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, పెద్దాపూర్ శివారు మధ్యలో 'సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్' పేరుతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు తీసుకున్నారన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.40 వేల నుండి 1లక్ష 30 వేల వరకు ఫీజులు వసూలు చేశారన్నారు. అయితే ఆ పాఠశాలకు ఇంటర్నేషనల్ పేరుమీద పర్మిషన్ రాకపోవడంతో.. ఇంటర్నేషనల్ పేరును తొలగించి 'సంయుక్త స్కూల్' అని పెట్టారన్నారు. దాంతో అడ్మిషన్లు తీసుకుని మోసపోయామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇదే విషయమై స్కూల్ ఎదుట ధర్నా చేస్తూ కొండాపూర్ మండల విద్యాశాఖ అధికారి భీమ్ సింగ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్కూల్ దగ్గరికి వచ్చి ఎలాంటి చర్యలు తీసుకోకుండా యాజమాన్యంతో మాట్లాడి మండల వెళ్లిపోయారన్నారు. కాబట్టి ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్నేషనల్ పేరుతో మోసం చేసిన సంయుక్త యజమానంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఇంటర్నేషనల్ పేరుతో తీసుకున్న ఫీజులను తిరిగి ఇప్పించాలన్నారు. లేనియెడల సమస్యను ఆర్‌జేడీ (రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హైదరాబాద్) దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు కార్తీక్, ప్రేమ్ కుమార్ ఉన్నారు.

మహిళా సాధికారతే 'లక్ పతిదీదీ పథకం' లక్ష్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు



మహిళా మణులను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం లక్‌పతి దీదీ పథకం తీసుకొచ్చినట్లు మహిళా సమైక్య రిసోర్స్ పర్సన్ శేఖర్ అన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మహిళా సమైక్య భవనంలో మహిళ సమైక్య రీసెర్చ్ పర్సన్ శేఖర్ అవగాహన కల్పించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని మహిళా స్వయం సహాయక సంఘాలలో మహిళలకు సిల్క్ డెవలప్మెంట్ పై శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఓ శ్రీనివాస్, సీసీలు నవీన్, జగదేవి,విజయలక్ష్మి, నిర్మల స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-జోగిపేట



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జోగిపేట కోర్టు జడ్జి ధనలక్ష్మి అన్నారు. అందోల్ నియోజకవర్గం పరిధిలోని బస్వాపూర్ గురుకుల జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోక్సో ఆక్ట్ గురించి వివరిస్తూ.. లైంగిక వేధింపులకు గురైనప్పుడు వెంటనే అప్రమత్తమై అరవడం, పేరెంట్స్ గాని ఉపాధ్యాయులకు గాని వెంటనే చెప్పాలన్నారు. అనంతరం ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. లక్ష్యాలు పెట్టుకొని క్రమశిక్షణతో చదివి.. ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ శివప్రసాద్, నరసింహులు, కాలేజీ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆగం సాయిచరణ్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మాజీ మంత్రి జహీరాబాద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆగం చంద్రశేఖర్ కుమారుడు ఆగం సాయిచరణ్ నియమించినందుకు మంత్రి దామోదర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపినట్టు మాజీ మంత్రి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మంత్రి నివాసానికి వెళ్లి తన కుమారుడిని మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియమించడంతోపాటు మిగతా కమిటీ సభ్యులందరినీ నియమించేందుకు సహకరించిన మంత్రి దామోదర్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినట్టు చెప్పారు.



రాష్ట్రస్థాయి పోటీల్లో మిర్జాపూర్ (బి) విద్యార్థినికి మూడోస్థానం

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సాదియా నౌశ్రీన్ ఉత్తమ ప్రతిభ కనబర్చి మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థినికి డీఈవో వెంకటేశ్వర్లు శనివారం ప్రతిభ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశం, రాజు నాయక్ తదితరులున్నారు.

మద్యం విక్రయించడంలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గంలో బెల్ట్ షాపులు ఉంటే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని.. గంజాయి వేస్తే కేసులు తప్పవన్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెగా తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మెటల్‌కుంట జి.తిరుపతిరెడ్డిని నియమించారు. దాంతో ఆయన గ్రామ స్తులు, మండల కాంగ్రెస్ నాయకులు, మిత్రులు తిరుపతిరెడ్డికి పెద్దఎత్తున అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం మాజీ మంత్రి చంద్రశేఖర్‌ను, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువా పూల మాలతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.



తహసీల్దార్‌ను సన్మానించిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌కు బదిలీపై వచ్చిన నూతన తహసీల్దార్ భాస్కర్‌ను సీపీఐ నాయకులు శాలువాతో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్, సీపీఐ నాయకులు అశోక్, లింగం, ఇసాక్, యాదవ రావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంరక్షణ సంఘం మండలాధ్యక్షుడిగా రవికుమార్



నవతెలంగాణ-సదాశివపేట

మానవ హక్కుల సంరక్షణ సంఘం సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చిరంజీ పవన్‌కుమార్, సదాశివపేట మండల అధ్యక్షుడిగా తమ్మలి రవి కుమార్‌ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం శివానందం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో సంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మరియు సదాశివపేట మండలం అధ్యక్షుడిగా నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షునికి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం పరిధిలో, సదాశివపేట మండలంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



అభివృద్ధికి అధికారులు సహకరించాలి

నవతెలంగాణ-జిన్నారం

అభివృద్ధికి అధికారులు సహకరించాలని జిన్నారం మండలం మాదారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన జిన్నారం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బిక్షపతిని ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాదారం గ్రామాధ్యక్షులు గణేష్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

నవతెలంగాణ-న్యాల్‌కల్


(ఫైల్)

మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు గౌనీ గుండమ్మ (74) శుక్రవారం అదృశ్యమైంది. ఇంటినుంచి బయటికి వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో ఆమె కూతురు శామమ్మ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు తెలిపారు. ఎవరికైనా ఆమె సమాచారం తెలిస్తే 8712656769కు తెలియజేయాలన్నారు.

మంత్రి సమీక్షతో.. అధికారుల్లో చలనం

- తమ తమ శాఖల్లో పెండింగ్ పనులపై దృష్టి
- ఎట్టకేలకు ముందుకు సాగుతున్న పనులు



(ఫైల్)

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణాభివృద్ధికి సంబంధించి నిర్వ హించిన వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశంతో అధికారుల్లో చలనం ప్రారంభమైంది.

శనివారం ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు సమన్వయంగా ఇటుకపల్లి ఎత్తిపోతల రిజర్వాయర్ వద్దకు వెళ్లి పైప్‌లైనింగ్ పనులు చేపట్టేందుకు తీసుకోవాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించారు. రిజర్వాయర్ వద్ద చేపట్టాల్సిన కార్యక్రమాలతో పాటు నూతన పైపులైనింగ్ వేసేందుకు అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఐడిఎస్ఎంటి కాలనీ లోపల 1200 ప్లాట్‌లకు సంబంధించిన వివరాలు, కోర్టు ఆదేశాలతో కూడిన సూక్ష్మ రిపోర్టును తయారుచేసి అధికారులకు అందజేసినట్లు సమాచారం. వివిధ సంక్షేమ పథకాల ద్వారా పట్టణంలో చేపడుతున్న సీసీరోడ్లు, డ్రైన్‌ల తోపాటు మురుగునీటి తరలింపునకు తీసుకోవాల్సిన చర్యల గురించి మున్సిపల్ డీఈ దీప్ చంద్ సమక్షంలో అధికారులు ప్రణాళిక తయారు చేసుకొని మంత్రికి నివేదిక పంపినట్లు తెలుస్తోంది. జహీరాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలకు ఎంసీహెచ్ భవనానికి కావాల్సిన నిధులతో పాటు వైద్యశాలలో ఉన్న యంత్రాలు పని చేయకపోవడం.. ఆర్థో స్కానింగ్ యంత్రాలకు సంబంధించిన నివేదికను మంత్రి దృష్టికి తీసుకు వెళుతున్నట్టు సమాచారం. డయాలసిస్ సెంటర్లో మరో ఐదు యూనిట్లను మంత్రి మంజూరు చేసినందున వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక హాల్‌తో పాటు వివిధ సామాగ్రిని సమకూర్చేందుకు నివేదిక తయారు చేసినట్టు కమ్యూనిటీ వైద్యశాల సుప్రింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు.. అల్గోల్ బైపాస్ రోడ్డు జాతీయ రహదారిపై రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సూక్ష్మ నివేదికను సంబంధిత అధికారులు తయారుచేసి పనులను ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆ విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. మెప్మా కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించాలని ఆర్డీవోకు మంత్రి ఆదేశించడంతో పట్టణ చుట్టుపక్కలో ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించేందుకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిమగ్నమై ఉన్నది.. సామూహిక కూరగాయల మోడల్ మార్కెట్‌లో వేలం పాటల్లో దుకాణాలను పొందిన లబ్ధిదారులకు దుకాణాలను కేటాయించేందుకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో ప్రణాళికల వేస్తున్నారని సమాచారం. దుకాణ సముదాయాల వద్ద చెత్తాచెదారాన్ని తొలగించి మొత్తం పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి వేలం పాటలలో దక్కించుకున్న వారికి అందజేయనున్నట్లు సంబంధిత అధికార వర్గాలు చెబుతున్నాయి. విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తు, పెండింగ్లో ఉన్న సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు, స్తంభాల ఏర్పాటుకు సంబంధించి క్లుప్తమైన నివేదికను తయారు చేస్తున్నట్టు డీఈ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జహీరాబాద్ అభివృద్ధికి సంబంధించి మంత్రి మొదటిసారి సమీక్ష నిర్వహించినప్పటికీ వివిధ శాఖల అధికారులతో క్లుప్తమైన నివేదికలు కోరడంతో ఆయా అధికారుల్లో చలనం ప్రారంభమైంది. ఎన్ని పనులు పెండింగ్ ఉన్నాయి.. వాటికి కావాల్సిన చర్యలు ఏంటి, ప్రభుత్వ పరంగా ఏమైనా సహాయ సహకారాలు అవసరమా.. అవసరమైతే వాటికి సంబంధించిన నివేదికలను తక్షణమే అందజేయాలని మంత్రి ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు.



పార్లమెంటు ఎన్నికల కోసం, స్ట్రాంగ్ రూంల పరిశీలన

నవతెలంగాణ-జహీరాబాద్

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, డీఆర్సీ కేంద్రం ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెంటర్, స్ట్రాంగ్ రూంలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రోల్ ఇన్‌ఛార్జ్‌లు, సెక్టార్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పీఓలు, ఏపీఓలు, ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కి సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తగిన లేబర్లు ఏర్పాటు చేయాలని, ఉదయాన్నే ఈవీఎంలు పంపిణీ చేసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీఓ రాజు, డీఏఓ మల్లేశం, నాయబ్ తహసీల్దార్ సతీష్, వంశీ, రాజిరెడ్డి, ఎన్నికల సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

టీయూఎఫ్ఐడీ కింద మున్సిపాలిటీకి రూ.20 కోట్లు

- ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



మున్సిపాల్టీకి టీయూఎఫ్ఐడీ ఫండ్స్ కింద రూ.20 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. శనివారం తన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. బైపాస్ రోడ్డు కూడా వేయలేదన్నారు. కాగా ప్రస్తుతం తమ ప్రభు త్వం దానిని రెన్యువల్ చేసి ఐదు కోట్లు మంజూరు చేసినట్టు చెపారు. పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి కోర్టు వరకు రోడ్డు నిర్మాణం కోసం రెండు కోట్లు మంజూరు అయ్యా యన్నారు. మున్సిపాల్టీలోని ఒక్కొక్క వార్డుకు రూ.80 లక్షల నుంచి కోటి వరకు నిధులు అందజేస్తామన్నారు. అమృత్ పథకం ద్వారా ఒక కోటి 50 లక్షలు సీసీరోడ్లకు కేటాయిం చినట్టు చెప్పారు. అంగన్వాడి భవనాలకు, ఇతర భవనాలకు రూ.6.5 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. తాగునీటి కోసం రెండు కోట్ల ప్రపోజల్ పెట్టామన్నారు. విద్య కోసం ఒక కోటి రూపాయలు ఖర్చు చేస్తామన్నారు. నల్లవాగు, హనుమంతరావుపేట్, రుద్రారం, బోరంచ, మావినెల్లి గ్రామాల్లో బీటీ రోడ్డు ప్రపోజల్ పెట్టామన్నారు. గత ప్రభు త్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదని.. కానీ తమ ప్రభుత్వం ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నదన్నారు. ఈనెల 27 నుంచి రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహన్, కౌన్సిలర్ శంకర్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించాలి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సంగారెడ్డి నూతన డీఎల్పీఓ బి.అనిత జిన్నారం మండల పరిధిలోని గ్రామపంచాయతీ సెక్రటరీల బృందంతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు ఇతరత్రా కార్యక్రమాలపై సెక్రటరీలకు పలు సూచనలు చేశారు. పారిశుధ్యం, పచ్చదనం, పరిశుభ్రత, పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు ఇతరత్రా అంశాలపై రివ్యూ చేపట్టారు. పచ్చదనం పెంపొందించాలని సూచించారు. గ్రామ పంచాయతీల పరిధిలో పన్నుల వసూలు పై దృష్టి సారించాలని సూచించారు. అలాగే జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం పరిధిలో గల పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో డీఎల్పీఓ అనితను మండల సెక్రటరీలు, ఎంపీఓ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు వెంకట్, శ్రీనివాస్ రెడ్డి ,నవీన్, ఉమా మహేష్ రత్నమని, హారిక ,శ్రీలత, బృందం పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ



నవతెలంగాణ-అమీన్‌పూర్

దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని లింగమయ్య కాలనీలో శనివారం నిర్వహించిన శ్రీ సీతారామ స్వామి, ఆంజనేయ స్వాముల ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయ నిర్మాణానికి 5 లక్షల విరాళం అందించారు. అనంతరం అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో నిర్వహిస్తున్న సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వనదేవతలుగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారక్క జాతరను అమీన్ పూర్ లో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రతి రెండేండ్లకు ఒకసారి భక్తి శ్రద్ధలతో ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో పాల్గొంటే అనుకున్న మొక్కులు తీరుతాయని భక్తులు భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, సదువు మల్లేష్, తిరుమల రెడ్డి, కుమార్, వీరేష్, శివా, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రమేష్, కాలనీవాసులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి ఐదు లక్షల విరాళం

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగం శివాలయానికి సి.కె. బాబు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని శివాలయం కమిటీ చైర్మెన్ అంతొడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి బృందానికి శనివారం అందజేశారు. ఊట్ల శివారులో వెంచర్ నిర్మిస్తున్న సీకే బాబు.. ఇంతవెత్తంలో విరాళం అందించడం అభినందనీయమని శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు శ్రీకాంత్, మ్యాదరి శంకర య్య, గ్రామస్తులు వడ్ల ఆనంద్ చారి, రాజేందర్ రెడ్డి,వడ్ల అశోక్ చారి, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, కోరబోయిన నరేష్, శ్రీనివాస్ యాదవ్, మంద రమేష్, బ్రహ్మేంద్ర గౌడ్, మల్లేష్,పుట్టి భాస్కర్, సీకే బాబు తదితరులు పాల్గొన్నారు.

రావూస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మల్కాపూర్‌లో గల రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావుస్ గ్రూప్ ఆఫ్ పాఠశాల చైర్మెన్ ప్రభాకర్‌రావు కొనసాని, సీఈఓ నితిన్‌రావు వలసని, గీతం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిర్బెందు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలికేందుకు సైన్స్ ఫెయిర్ దోహద పడుతుందన్నారు. తాము నేర్చుకున్న అంశాలకు తోడు తమ ఆలోచనలకు పదునుపెట్టి ప్రాజెక్టుల రూపంలో పిల్లలు అద్భుత ప్రదర్శన చేశారన్నారు. నిత్య జీవనంలో ఎదురయ్యే చాలా సమస్యలకు పరిష్కారం చూపే ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందిచాల్సిన అవసరం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిఖిల్ గంగరాజు, చాలా సిబ్బంది సుష్మ దూబే, అవినాష్, కల్పన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్లైవుడ్ ఫ్యాక్టరీతో దెబ్బతింటున్న పంట పొలాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మెటల్‌కుంట గ్రామ శివారులో పొట్టుతో తయారు చేసే ప్లైవుడ్ కంపెనీ నిబంధనలు పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తుండ డంతో.. పంట పొలాలు దెబ్బతింటున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లైవుడ్ ఫ్యాక్టరీకి పొట్టు లారీలు అధిక లోడ్లతో వస్తుండడంతో రోడ్లు కూడా దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టు లారీల వల్ల తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆరోపించారు. నిబంధనలు పట్టకుండా నడిపిస్తున్న సదరు ఫ్యాక్టరీపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

సెయింట్ ఆంథోనీస్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఫౌండేషన్ ప్రైమరీ స్టూడెంట్స్ 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ -2 కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ మాత చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన గావించి పటాన్ని పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ అధినేత ఈ.సలోమోన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీయడం కోసం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



కృష్ణవేణి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-చేగుంట



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తమతోటి విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వివేక్ వర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ మంత్రిగా రిషిత, కలెక్టర్‌గా శ్రీనిత్య జాయింట్ కలెక్టర్‌గా శ్రీవల్లి, డిఈఓగా నిఖిల్, డిప్యూటీ ఈఓగా సాక్షిమిశ్రా, యంఇఓగా సాత్విక్, పాఠశాల ప్రిన్సిపాల్‌గా నవ్య, కరస్పాండెంట్‌గా ముదాసీర్, వైస్ ప్రిన్సిపాల్ వికాస్, డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, శశాంక్, ఇన్చార్జులుగా మనోహర్, అభినయ్ కుమార్, సుమంత్‌లు విధులను నిర్వహించారు. అనంతరం ఉత్తమ బోధనను కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమన్ని ప్రిన్సిపాల్ వివేక్ వర్ధన్, డైరెక్టర్ డి లింగమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఆయిల్ పంటల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- వ్యవసాయ అధికారిణి ఝాన్సీ

నవతెలంగాణ-వెల్దుర్తి



ఐదు ఎకరాలు ఉన్న రైతు మూడు ఎకరాల వరకు ఆయిల్ పంట సాగులు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. శనివారం మండల పరిధిలో ఎలుక పల్లె గ్రామ శివారులో ఆయిల్ పంట సాగు చేస్తున్న రైతు సత్యనారాయణ గౌడ్‌తో కలిసి ఆయిల్ పంట సాగు మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు చనిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. తెగుళ్ల రాకుండా ఎప్పటికప్పుడు పురుగు మందులను వాడుకోవాలన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందించి మొక్క కాయ దశకు వచ్చిన అనంతరం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మందన పాల్గొన్నారు.

వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, గ్రామ, మున్సిపల్, జిల్లా వ్యాప్తంగా బోర్ వేల్స్, పైప్ లైన్ కుళాయిల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. త్రాగు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి ప్రపోజల్స్ తయారు చేయాలన్నారు. జిల్లాలో త్రాగు నీటి సరఫరా గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీపి శ్రీనివాస్ రావు, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ కమలాకర్, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంపీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-చేగుంట



పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండలంలోని బోనాల్ జెడ్పీహెచ్ఎస్‌లో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ మొదటి తారీకు జీతాలు, సిపిఎస్ విధానాన్ని రద్దు మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. జీవో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యా యులందరికీ న్యాయం చేయాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పదోన్నతులు చేపట్టి బదిలీలు నిర్వహించాలన్నారు. పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు మల్లారెడ్డి, తిరుపతి, నరేందర్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ముగిసిన షిరిడి సాయిబాబా వార్షికోత్సవం

- ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట





చేగుంట మండలం కర్నాల్ పల్లి షిరిడి సాయిబాబా 13వ వార్షికోత్సవం, భక్త ఆంజనేయ 18వ వార్షికోత్సవాలను భక్తజనం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలు శనివారం మాధవానంద స్వామి, శ్రీశ్రీ దుర్గ ప్రసాద్ వారి ఆధ్వర్యంలో పూర్ణాహుతి, తమలపాకులతో పూజ లు, అభిషేకాలు, 116 అరటిపండ్ల పూజ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలతో ముగిసా యి. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి షిరిడి సాయిబాబాను దర్శించుకు ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ వార్షికోత్సవానికి హాజరై సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బచ్చు రమేష్ గుప్తా, లక్ష్మణ్ గుప్తా, సభ్యులు యాదిరెడ్డి, రాంరెడ్డి, యాదగిరి, కొండల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, మండల విద్యా అధికారి, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్వయం పరిపాలనతో తాము చాలా విషయాలు నేర్చుకున్నామన్నారు. విధులు నిర్వర్తించడంపై తమకు అవగాహన కలిగిందన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధార పడి ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. విద్యార్థులు మంచి విద్య ను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలకే కాక దేశానికే గర్వకారణంగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన ట్రస్మ నాయకులు

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మిక్కిలినేని మనుచౌదరి ని సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అందుకు నూతన కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా నాయకులు భగవాన్ రెడ్డి, రమేష్, సికిందర్, సంతోష్ కుమారులు, పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్‌లో వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పిట్ల పర్శరాములు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని వనదేవతల ఆలయాన్ని ఈ ప్రాంతంలో నెలకొల్పడం సంతోషంగా ఉందని మరో మేడారం గజ్వేల్ ప్రాంతంలో చిన్న మేడారం గా ప్రసిద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చక్కటి వాతావరణం ఆహ్లాదకరమైన పరిసర ప్రాంతంలో వనదేవతలు కొలువైనరని అన్నారు.

నేడు ఛలో కాకినాడ

నవ తెలంగాణ - మిరుదొడి



బిజెపి ప్రభుత్వం మాలపట్ల చిన్నచూపు చూడడం సిగ్గుచేటని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకము శ్రీరాములు అన్నారు. వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అనే నినాదంతో మాలలు పనిచేస్తూ ఉంటే బిజెపి ప్రభుత్వం వారిపట్ల నిర్లక్ష్య వహించడం సిగ్గుచేటని అన్నారు మాలలంతా ఏకమైతే బిజెపి పార్టీని తుంగలో తొక్కడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాలలు ఐక్యంగా ఉండి బిజెపి పార్టీని కనుమరుగు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈనెల 25 రోజున కాకినాడ లో జరగనున్న రాజ్యాంగ సభకు నాయకులు తప్పకుండా రావాలని అన్నారు . ఈ కార్యక్రమం లో తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు అక్బర్‌పేట భూపల్లి మండలకేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య సమత సైనికుధల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అసది పురుషోత్తం మంచిర్యాల మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లచ్చన్న. సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కవితను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్ : లిక్కర్ స్కామ్ లో నిందితురాలైన ఎమ్మెల్సీ కవిత ను కఠినంగా శిక్షించాలని బి సి జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలేస్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళ అయి ఉండి లిక్కర్ స్కాం చేయడం దారుణం అన్నారు. కవితను అరెస్ట్ చేస్తేనే బిజెపి బిఆర్ఎస్ ఒకటి కాదని అర్థమవుతుందన్నారు.

విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం
- ఎస్ఎఫ్ఐ మెదక్ డివిజన్, టౌన్ కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-మెదక్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల మీద ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో ఎస్ఎఫ్ఐ మెదక్ డివిజన్, టౌన్ మహాసభలు శ్రావణి అధ్యక్షతన జరిగాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తరిమికొట్టే విధంగా విద్యార్థులు ముందుండాలన్నారు. పాఠ్య పుస్తకాల నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని, భగత్ సింగ్ లాంటి మహానీయుల జీవిత చరిత్రలను తొలగించి విద్యార్థులను పక్కదోవ పట్టించే విధంగా మత బోధనలు, పండుగలు వంటి విషయాలను పాఠ్యపుస్తకాలలో చేర్పిస్తున్నారన్నారు. శాస్త్రీయమైన విద్యా విధానం విద్యార్థుల్లో తీసుకెళ్లడం లేదని, విద్యార్థులకు మూఢనమ్మకాలను నమ్మే విధంగా కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. అలాగే విద్యార్థులను చదువుకు దూరం చేసే విధంగా న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొవచ్చారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా చూడాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరీక్షా కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు రాజకియాలు నేర్చుకోవాలని విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాంటి విద్యార్థులు విద్యార్థి సంఘాలలో పని చేయాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాష్ట్రం త్రివేంద్రి పురంలో ఏర్పడిందని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యం కోసం ఎస్ఎఫ్ఐ పని చేస్తుందన్నారు. మూఢనమ్మకాలకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిందని, జిల్లా కేంద్రంలో అనేక సమస్యలపై పోరాటాలు చేశామని గుర్తుచేశారు.

ఎస్ఎఫ్ఐ మెదక్ డివిజన్, పట్టణ కమిటీ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ మెదక్ డివిజన్, టౌన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా దుర్గేష్, అజయ్, ఉపాధ్యక్షులుగా శ్రావణి, కార్తీక్, సహాయ కార్యదర్శులుగా నితిన్, దినేష్‌లను ఎన్నుకున్నారు. అలాగే మెదక్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా రవి, రాకేష్, కమిటీ సభ్యులుగా దినేష్, విశాల్‌ను ఎన్నుకున్నారు.

ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర నిర్వహించాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. మార్చి 8, 9, 10 తేదీల్లో మూడు రోజుల పాటు ఏడుపాయల జాతర వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గతం కంటే ఈ సంవత్సరం జాతరకు భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఉండడమే జాతర విజయవంతానికి చిహ్నమని, అధికారులు సమిష్టిగా సమన్వయంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు పిన్ పాయింట్ వారీగా రోజు వారి షిఫ్ట్ ప్రకారం సిబ్బందికి విధులు కేటాయించి, పాసులు జారీ చేయాలని, తద్వారా సిబ్బంది విధులు సమర్థవంతగా నిర్వహిస్తారన్నారు. ఫోర్ వీలర్, ద్విచక్ర వాహన పాసుల జారీ, పార్కింగ్‌ని హేతుబద్ధీకరించడం వల్ల జాతరలో చాలా సమస్యలను అధిగమించవచ్చన్నారు. బ్యారికేడింగ్ పూర్తి చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులను నియమించుకోవాలని, షవర్లు, మంచినీటి కుళాయిలు, శౌచాలయాలు అన్ని వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జిల్లా నలుమూలలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి బస్సులు నడపాలన్నారు. గజ ఈతగాళ్ళు, వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఈఈ కమలాకర్, డిఆర్డిఎ శ్రీనివాసరావు, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు అంబదాసు రాజేశ్వర్, శ్రీనివాసులు, ఎంపిడివోలు, స్పెషల్ ఆఫీసర్స్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉంటేనే రాణించగలం

- జాతీయ సదస్సు ముగింపు సభలో ఇఫ్లూ ప్రొఫెసర్ రాజారామ్





నవతెలంగాణ-మెదక్ టౌన్

నేటి సమకాలీన సమాజంలో ప్రతిభ ఉంటేనే రాణించగలుగుతామని ఇఫ్లూ ప్రొఫెసర్ రాజారామ్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, కళాశాల రాజనీతి శాస్త్రం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ సదస్సు సమన్వయకర్త డాక్టర్ రాజాగౌడ్ మాట్లాడుతూ రాజ్యం-సంక్షేమ పథకాలు-సంతులిత అభివృద్ధి- లక్ష్యాలు అన్న అంశంపై రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో 150కి పైగా పత్ర సమర్పణలు జరిగాయని తెలిపారు. కనుక నేటి యువత చదువుతోపాటు ఇతర నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలన్నారు. మహనీయుల పుస్తకాలు, సైన్స్ ఫిక్షన్ మరియు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు మొదలైనవి చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అదనపు నైపుణ్యాలు ఉంటేనే పోటీలో నిలదొక్కుకోగలమని సందేశం ఇచ్చారు. ఇలాంటి సదస్సులలో పాల్గొనడం వలన విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ఆత్మీయ అతిథిగా హాజరైన రాజకీయ విశ్లేషకులు కొండల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం నిర్వహిస్తున్న ఇలాంటి సదస్సులకు తనను ఆహ్వానించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలలో ఉన్న ప్రయోజనాలతో పాటు ఎదుర్కోనున్న సవాళ్లను కూడా విశ్లేషించారు. కళాశాల మాజీ ప్రిన్సిపల్ పివి నరసింహం మాట్లాడుతూ ఈ సదస్సులో ఎంతో మంది ప్రొఫెసర్లు మేధావులు చేసిన పత్ర సమర్పణల వలన ఎన్నో విషయాలు అవగతమై పరిశోధనకు ఉపకరిస్తాయన్నారు. యువత బాధ్యతాయుతంగా ఉంటేనే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. సమన్వయకర్త రాజాగౌడ్ మాట్లాడుతూ సుమారు 200 వరకు పరిశోధకులు తమ పేర్లను నమోదు చేసుకొని దాదాపుగా 150 వరకు పరిశోధకులు హాజరై పత్ర సమర్పణ చేశారని తెలిపారు. ఈ సదస్సులు వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, పరిశోధక విద్యార్థులతో పాటు ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ బి.ఏ చదువుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు కూడా అవసరమైన పుస్తకాలను అధ్యయనం చేసి అధ్యాపకుల సలహాలను తీసుకుని పత్ర సమర్పణలు చేసి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, డాక్టర్ ఆకుల సుధాకర్, ప్రవీణ్ కుమార్, మహేంద్రుల గణపతి, డాక్టర్ తిరుమలరెడ్డి, డాక్టర్ దినాకర్, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ సి చంద్రశేఖర్, డాక్టర్ వామనమూర్తి, వెంకటేశ్వర్లు, సురేందర్ రావు, సమీరా నజ్రీన్, అన్నపూర్ణ, విశ్వనాథ్, వేణుగోపాల్ రావు , మురళి, వినోద్ కుమార్, హరిత, సుధారాణి, నిదర్శిని, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చెరుకు

నవతెలంగాణ-నార్సింగి





మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల కొరకు మంజూరు చేసిన రూ.1.30 లక్షలతో చేపట్టనున్న పనులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. నర్సంపల్లి, పెద్ద తాండా, నార్సింగి గ్రామాలలో పార్టీ గ్రామ అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాలలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదటగా నర్సంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణం, పెద్ద తాండాలో సేవా లాల్ ఆలయం వద్ద సీసీ రోడ్డు, నార్సింగిలో గోదాం నిర్మాణం పూర్తి, రైస్ మిల్లు నుంచి ఎస్సీ కాలనీ, శివాలయం నుంచి పెద్దమ్మ ఆలయం సీసీ రోడ్డు నిర్మాణం, మొదలగు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2014కు ముందు అప్పటి కాంగ్రెస్ పార్టీ హయాంలో స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి ప్రజల సంక్షేమం కోసం మొదలు పెట్టిన అభివృద్ధి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు. అభివృద్ధి కోసం 9 సంవత్సరాల అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. అసంపూర్తిగా ఉండిపోయిన అభివృద్ధి పనులను తాము ప్రారంభించి ఆరు నెలల లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో తో అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. నార్సింగి పట్టణ కేంద్రంలోని గచ్చు బాయి, మల్లమ్మ గల్లికి సీసీ రోడ్డు, డ్రైనేజ్ కావాలన్న విషయం తన దృష్టి కి వచ్చిందన్నారు. తొందరలోనే ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి అక్కడి సిబ్బందితో కరెంట్ వేళల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, జిల్లా టీజేఏస్ నాయకుడు బాల్ రాజ్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వినోద్, నర్సంపల్లి పార్టీ అధ్యక్షుడు అన్వర్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, ఫిషర్మేన్ అధ్యక్షుడు సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్ చేగుంట కాంగ్రెస్ నాయకులు వెంగళరావు, అంజా గౌడ్, సాబేర్, హరి ప్రసాద్, భాస్కర్, వడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి రామ్ నారాయణ

నవతెలంగాణ-నిజాంపేట



2019 జనవరి 31వ తేది లోపు పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులు ఈకేవైసీ పీఎం కిసాన్ నిధుల కోసం ఈకేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రావమ్ నారాయణ తెలిపారు. ఈ కేవైసీ చేయించుకోని మండలంలో 211 మంది రైతులు ఉన్నారని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారా గాని, మీసేవ, సిఎస్సి సెంటర్‌లలోకాని ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. వేలిముద్ర విధానం ద్వారా ఈకేవైసీ చేయించుకోవడంలో ఏదైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వ్యవసాయ విస్తీర్ణాధికారిని కలిసి ప్రత్యేకమైన ఫేషియల్ ఆప్ ద్వారా ఈ కేవైసీ చేయించుకునే అవకాశం ఉందన్నారు. మండలంలో 74 రైతులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు ఆధార్ నెంబర్‌కు అనుసంధానం కాకపోవడం వల్ల పీఎం కిసాన్ సంబంధించిన నిధులు ఆగిపోయాయని తెలిపారు. వారు వెంటనే దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ నందు కొత్త ఖాతాను ప్రారంభించినట్లయితే వారికి నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో పడే అవకాశం ఉందన్నారు. పీఎం కిసాన్ సంబంధించిన 16వ విడత నిధులు ఈ నెల చివరి వారంలో పడే అవకాశం ఉందన్నారు. కావున ఈకేవైసీ చేయించుకొని వారు, బ్యాంకుకు ఆధార్ ఖాతా అనుసంధానం లేని వారు వెంటనే చేయించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు క్లస్టర్ పరిధిలో గల వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించాలన్నారు.

చల్మెడ పాఠశాలలో స్వయం పాలన

నవతెలంగాణ-నిజాంపేట



ప్రాథమిక పాఠశాల చల్మెడలో శనివారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఐదవ తరగతి విద్యార్థులు హెచ్ఎంగా సాత్విక్, డిఈఓగా వేణు, ఎంఈఓగా సునీల్, పిఈటిగా మహేష్ మహిళాఉపాధ్యాయులుగా శ్రీలత, నీహారిక, హర్షిత, మాధురి, వైష్ణవి, శృతి, వర్ష, శ్రీహస్యలు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా శ్రీ వర్ధన్, దుర్గాప్రసాద్, శ్రీ వరుణ్, రంజిత్, వినయ్ తదితరులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి యాదగిరి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బందిలో సంతోష్, ఉపాధ్యాయులు మోహన్, మమత, నవీన్ రత్నాకర్, శ్రీనివాస్, మమత, సిఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
ఆదివారం | 25 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను గజ్వేల్ ఏసీపీ బాలాజీ శనివారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న హిస్టరీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా రౌడీషీట్స్‌లో ఎవరైనా ఉంటే ప్రపోజల్స్ పంపించాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ప్రజా పిర్యాదులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత కలిగి ఉండాలన్నారు. బాధితులపై మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లతీఫ్, దౌల్తాబాద్ ఏఎస్సై సాయిలు, సిబ్బంది పాల్గొన్నారు.

షబ్బే బరాత్ పర్వదిన శుభాకాంక్షలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



షబ్బే - బరాత్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు రెండు రోజుల ఉపవాస దీక్షలు చేయడంతోపాటు, రాత్రంతా జాగారం చేసి ప్రత్యేకంగా నమాజులు, ఖురాన్ చదువుతారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షల నిర్వహణ

- డీఐఈఓ సూర్యప్రకాష్
- సిబ్బందితో సన్నాహక సమావేశం
- జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో హై పవర్ కమిటీ
- సిద్దిపేట జిల్లాలో 44 పరీక్ష కేంద్రాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిద్దిపేట డిఐఈఓ. సూర్య ప్రకాష్ సిబ్బందికి సూచించారు. సిద్దిపేట జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరీక్షల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పరీక్షల నిర్వహణ విధుల పట్ల ఇప్పటికే అనుభవం ఉన్నప్పటికీ మరోసారి మననం చేసుకోవడం, బాధ్యతలను గుర్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు అందించే సూచనల ప్రకారం పరీక్షల నిర్వహణపై చర్చించుకోవాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో 44 పరీక్ష కేంద్రాలు ఉన్నందున జిల్లాస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణలో హై - పవర్ కమిటీ కూడా ఏర్పాటయిందన్నారు. జిల్లాలోని 44 పరీక్షా కేంద్రాల్లో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 15 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కాగా మరో తొమ్మిది పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ అనుబంధ కళాశాలలని అన్నారు. ప్రైవేటు జూనియర్ కళాశాలలు కేంద్రాలుగా ఎంపిక చేసిన వాటిలో సీఎస్, డీఓ లతో పాటు అదనంగా అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ లను కూడా నియమించామన్నారు. పరీక్షలకు సంబంధించి గత ఏడాది మాదిరిగానే ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోరన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు గంటల పాటు పరీక్ష కొనసాగుతుందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకొని, 8:30 కల్లా తమ తమ సీట్లలో కూర్చోవాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎవరూ గుమికూడే పరిస్థితి ఉండదన్నారు. విద్యార్థులు ఎవరు పరీక్షల ఒత్తిడికి లోనవ్వకుండా ఉండేందుకు ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పాటు చేసిన 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేస్తే, టెలిమానస్ సేవ ద్వారా విద్యార్థుల్లో ఒత్తిడిని, భయాన్ని తొలగించే సూచనలు సలహాలు ఇస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. ఇన్విజిలేటర్ల నియామకం కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించేందుకు జిల్లా విద్యాశాఖ ఇప్పటికే ఎంఈఓ లకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు ఆర్టీసీ బస్సులు కూడా నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు మూడు సెట్లు శని, ఆదివారాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్ లకు వస్తాయని, వాటిని ఏరోజుకారోజు ట్రంకు బాక్సుల్లో ఉంచి, స్టేషన్ స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచాలని సూచించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 6 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు డ్రా పద్ధతిన ఏ సెట్టును పరీక్షకు వినియోగించాలో వైర్లెస్, వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా చేరవేస్తారన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధివిధానాలు ఆయా బాధ్యతలు నిర్వహించే ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు వివరించారు. ఈ సమావేశంలో హెచ్ పీ సి మెంబర్లు మంగరాజు, విజయేందర్ రెడ్డి, డి ఈ సి మెంబర్లు భూపాల్ రాజు, దేవస్వామి, సేహెచ్ శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాల సభ్యులు వి. నరసింహా చారి, శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, సిద్దిపేట బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ రఘురాం



నవ తెలంగాణ-సిద్దిపేట

మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ టి. రఘురాం అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి అధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని పోలీసు శాఖ అధికారులు, ఎల్ ఏ డి సి ఎస్ అడ్వకేట్స్, న్యాయవాదులతో జిల్లా కోర్టు భవనంలో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టులలో క్రిమినల్, సివిల్, ఎన్ఐ యాక్ట్, మోటార్ వాహనాల కేసులు అధిక మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కాంపౌండబుల్, సివిల్, చెక్ బౌన్స్, మోటారు వాహనాల కేసులలో రాజీ కుదిర్చి జతీయ లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో కేసులు రాజీ పడేటట్లు చూడాలని పోలీసు శాఖ అధికారులకు, న్యాయవాదులకు సూచించారు. ఈ కార్యక్రములో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. స్వాతి రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.చందన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.శ్రావని యాదవ్, జిల్లా పోలీస్ అధికారులు, న్యాయవాదులు, న్యాయసేవ సిబ్బంది ఎల్.మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల అప్రమత్తంగా ఉండాలి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సీఐ లతీఫ్, ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్‌లు సూచించారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్‌లు మాట్లాడుతూ మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని అది ఒక్కటి ఉంటే ఎక్కడైనా బతకొచ్చని సూచించారు. ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు, వాటి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, అధ్యాపకులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టిన లారీ, బాలుడు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ-కొండపాక



కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల వద్ద రాజీవ్ రహదారిపై మోటార్ సైకిల్‌ను లారీ ఢీకొట్టిన సంఘటనలో బాలుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగదేవపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాములు ఆయన భార్య లక్ష్మి మనవడు సాత్విక్ (15) లతో కలిసి మోటార్ సైకిల్ పై నాగిరెడ్డిపల్లికి వెళ్తుండగా సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా వెళుతూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన సాత్విక్ ఆసుపత్రిలో మృతి చెందాడు. రాములను ఆర్విఎం ఆసుపత్రికి తరలించారు. కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గజ్వేల్‌కు చేరుకున్న ఇంటర్ ప్రశ్నాపత్రాలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఇంటర్ ప్రథమ ద్వితీయ వార్షిక పరీక్షలు ఈ నెల 28న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ప్రశ్నాపత్రాలు గజ్వేల్‌కు చేరుకున్నాయి. ప్రశ్న పత్రాలను ఆయా సెంటర్ల బాధ్యులు వచ్చి గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. మొత్తం గజ్వేల్ పట్టణంలోని 9 సెంటర్లలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ, పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు కావలసిన సామాగ్రి మొత్తం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో బందోబస్తు మధ్య పటిష్టం చేశారు. ఈ నెల 28న పట్టణంలోని బాలుర ఎడ్యుకేషనల్ హబ్‌లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల హబ్‌లోని బాలికల కళాశాల, మోడల్ స్కూల్, గీతాంజలి కళాశాల, విశ్వతేజ, జీఎంఆర్, ప్రగతి, జ్ఞాన సరస్వతి, నాగార్జున జూనియర్ కళాశాలలో పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

హౌసింగ్ బోర్డ్ షిరిడి సాయి 13వ వార్షికోత్సవం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ షిరిడి సాయి దివ్య మందిరం 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ సాయినాథునికి అభిషేకం శ్రీ సాయిబాబా భక్త బృందం, శ్రీ సంతోషిమాత భక్త బృందంతో కుంకుమార్చన కార్యక్రమం దీపారాధన నిర్వహించారు. సాయినాథుడికి తోట రాజేశ్వర రావు శతగోపం, శతాధి సమర్పించారు. పిడ్‌చెడ్ భాస్కర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చశారు. ఆలయ కమిటీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కోతలు ఉండవు

డీఈ మహేష్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



వ్యవసాయ సాగుకు సరిపడా విద్యుత్ సరఫరా చేస్తామని, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం ఉండదని విద్యుత్ శాఖ డీఈ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని కార్యాలయంలో విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట సబ్ డివిజన్, సిద్దిపేట రూరల్ సబ్ డివిజన్, దుబ్బాక సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి కోతలు, అంతరాయం ఉండదని తెలిపారు. రబీ (యాసంగి) పంట చేతికందేవరకూ ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాబోవని స్పష్టం చేశారు. అలాగే క్రింది స్థాయి సిబ్బంది సైతం విద్యుత్ వినియోగదారులకు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ ఉంటుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేయడానికి తాము ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించాలి

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్

నవతెలంగాణ-కోహెడ



పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని వాటి నివారణకు సరైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేసవికాలంలో నీటి కొరత రాకుండా ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మార్చి 3, 4 తేదిలలో పోలియో చుక్కలపై చిన్నారుల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అలాగే 24 గంటల విద్యుత్ అందేలా అధికారులు తగిన ఏర్పాట్లు చూడాలన్నారు. అలాగే కోళ్లకు, మేకలకు, గొర్రెలకు బర్డ్‌ఫ్లూ వస్తున్నందున మందులను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కోంటున్న పలు సమస్యలపై స్పందించి ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిష్టయ్య, తహశీల్దార్ కె.సురేఖ, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో స్వయం సపరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ -మిరుదొడ్డి



విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం సూపర్ పాల దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. విద్యార్థుల ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. డిఈఓగా కె. నరేష్ , ఏంఈఓగా జె. ప్రణయ్, ప్రధాన ఉపాధ్యాయుడు గా ఎస్. అశ్విత, విధులను నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా మణిదీపిక, పూజిత, కావ్య, బ్యులా, నిహారిక, వృతి, శ్రావణి, అరవింద్, చరణ్, ఈశ్వర్, నరేందర్, ప్రవీణ్, రాజేష్, సమీర్ తమ విధులను ఎంతో చక్కగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రెడ్డి, జి. లక్ష్మి నారాయణ, వి. లక్ష్మీనారాయణ, ఏ. స్వప్న, ఎస్. జనార్దన్, జి. విశ్వరూపం, టి. అమరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో క్రికెట్ లీగ్ టోర్నీ ప్రారంభం

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ఐ ఓ సీ భవనం పక్కన ఖాళీ ప్రదేశంలో శనివారం (జి సీ ఎల్) గజ్వేల్ క్రికెట్ లీగ్ టోర్నీని కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ప్రారంభించారు. మొదటి మ్యాచ్ లో మైనంపల్లి టైగర్స్, టీమ్ వర్సెస్ సూర్య వారియర్స్ టీమ్ తలపడ్డాయి.ఈ సందర్భంగా ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందని యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. గజ్వేల్ లో మంచి క్రీడాకారులు ఉన్నారని అన్నారు. ఐ పి ఎల్ తరహా లో గజ్వేల్ లో (జి సీ ఎల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అలాగే గజ్వేల్ క్రికెట్ లీగ్ ఆర్గనైజర్ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ లో ఎన్నో రకాలు ఉంటాయని గజ్వేల్ లో మొట్టమొదటిసారిగా జి సి ఎల్ టోర్నీ నిర్వహించడానికి స్పాన్సర్ గా ముందుకు వచ్చి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తూ యువతకు అండగా నిలుస్తున్న యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ కు ప్రతి ఒక్క క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్, కొమర వెళ్లి ప్రవీణ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కరీం, బాకీ స్వామి, క్రీడాకారులు బొజ్జ రవి, ఖాజా పాషా, భరత్,సాయి,రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- గజ్వేల్ సీఐ బి.సైదా

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ బి.సైదా అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణం డిగ్రీ కాలేజ్ బాయ్స్ హబ్ విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్,, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలపై పోలీస్ సిబ్బందితో కలిసి సీఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి, వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ కొడుకు మంచిగా చదువుకొని వృద్ధాప్యంలో సాదుతారనే నమ్మకంతో బతుకుతారన్నారు. కానీ విద్యార్థులు త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవడం సరికాదన్నారు. క్షణికావేశం, సరదాతో ఏ పని చేసినా ఆలోచించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమైందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమేనన్నారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించలన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారిని బురద నీటిలో ముంచి చంపిన మతిస్థిమితం లేని మేనమామ

- వ్యక్తిని చితకబాదిన గ్రామస్తులు

నవతెలంగాణ-నంగునూరు





మతిస్థిమితం లేని వ్యక్తి తన మేనకోడల్ని బురద నీళ్లలో ముంచి చంపిన సంఘటన నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మందపల్లి గ్రామానికి చెందిన పిట్టలు పట్టే కులస్తులు మామిడి తోటలు పట్టుకునేందుకు గత కొన్ని రోజుల క్రితం బద్దిపడగ గ్రామానికి వచ్చి వేముల శ్రీధర్ రెడ్డికి చెందిన మామిడి తోటలో నివాసం ఉంటున్నారు. అదే మామిడి తోటను మామిడి పండ్ల కోసం లీజుకు తీసుకున్నారు. బాలిక ఆడుకుంటుండగా మేనమామ శ్రీను నాటు వేసిన మడిలోని బురద నీటిలో ముంచడంతో ఊపిరాడక గుజరాతి రాజు-సంతోష కూతురైన శిరీష (4) మృతి చెందింది. దీంతో గ్రామస్తులు అతనిని చితకబాది చేతులు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. శ్రీనుకు సరిగా మతిస్థిమితం లేదని గ్రామస్తులు తెలిపారు. అక్కడికి చేరుకున్న రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఎస్సై భాస్కర్ రెడ్డి నిందితుడు శ్రీనును అదుపులోకి తీసుకున్నారు.

జాతరపై ప్రభుత్వానికి పట్టింపు లేదా?

- కాకతీయుల నాటి దేవాలయంపై చిన్న చూపు
- ఏర్పాటుకాని పాలకవర్గం..
- అపరిశుభ్రంగా ఆలయ పరిసర ప్రాంతాలు



నవతెలంగాణ-మద్దూరు



దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి దేవాలయం కాకతీయుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీన శైవ ఆలయంగా ప్రసిద్ధి చెందింది. మార్చి 8వ తేదీ వరకు నిర్వహించే బెక్కల్ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలకు.ప్రభుత్వం పాలకవర్గాన్ని నియమించి పనులు పూర్తి చేయడంలో విఫలమైందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు నెలరోజుల ముందే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి ఆలయాన్ని అతి సుందరికరంగా తీర్చిదిద్దేవారు. భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేసేవారు. అయితే ఈ సారి ఇప్పటివరకు ఆలయ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. బ్రహ్మోత్సవాలకు ఇతర ప్రాంతాల నుండి ఎంతోమంది భక్తులు వస్తూ ఉంటారు. పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవడంతో పాటు ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయనేది భక్తుల ఆరోపణ. ఈనెల 29న జరిగే రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించేవారు .ఇప్పుడు పాలకవర్గం లేకపోవడంతో స్వామివారి కల్యాణాన్ని ఎవరు నిర్వహిస్తారనేది భక్తుల ప్రశ్న. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా బెక్కల్ తాజా మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలతో ఉదయం 6 గంటలకు దిష్టికుంభం. కార్యక్రమం ప్రారంభం అయింది. స్వామివారికి రుద్రాభిషేకం వేదమూర్తులైన పారునంది శంకర శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అర్చకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో రూ 6 లక్షల నిధులతో చేపట్టే సిసి రోడ్ల పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని ఆయన అన్నారు. మండలంలో మరికొన్ని గ్రామాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాల్లో అత్యవసర పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని దాని ద్వారా అభివృద్ధి చేపడుతున్నామని ఆయన అన్నారు. అన్ని గ్రామాలకు రోడ్లు , బస్సు సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇప్పటికే రాజ్య ఆరోగ్యశ్రీ, మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని ఆయన అన్నారు. ఈ నెల 27 నుండి 500 కే గ్యాస్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితమని ఆయన తెలిపారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సురేష్, శివారెడ్డి, యాదగిరి, వెంకట్ గౌడ్, అమరేందర్, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతు వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వం



నవతెలంగాణ-మర్కుక్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలని, రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని, రైతులు పండించిన పంటను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు

మైసంపల్లి పెద్దమ్మ తల్లికీ బోనాలు

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండలంలోని మైసంపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ద్వితీయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం గ్రామ దేవతలకు మహిళలు బోనాలు పండుగ నిర్వహించారు. ఈ నెల 23 న ప్రారంభమైన మహోత్సవాలు 25 వరకు నిర్వహించనున్నట్లు గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. పోచమ్మ, ఎల్లమ్మకు పెద్ద ఎత్తున బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాప అరుణా రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గంధమాల స్వరూప రాజెల్లయ్య, ఉపసర్పంచ్ పిల్లి స్వప్న రవీందర్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిల్లి బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాడిపల్లిని పరామర్శించిన జెడ్పీ మాజీ చైర్మన్

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌కు బైపాస్ సర్జరీ కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాంతారావు ఆయనను పరామర్శించారు. శనివారం కేర్ ఆస్పత్రిలో భాస్కర్‌ను కలిసి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని దీవించారు. సర్జరీకి సంబంధించిన విషయాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవ తెలంగాణ-కొండపాక



మండలంలోని లకుడారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు విద్యాధికారులుగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించారు. డీఈవోగా దేవి హర్షిత్, ఏంఈవోగా కంకణాల మనస్విని, హెచ్ఎంగా పవన్ వ్యవహరించారు. ఈ కారక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయురాలు కవిత పాల్గొన్నారు

26న సిద్దిపేటకు బిజెపి విజయ సంకల్పయాత్ర

జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట



బిజెపి విజయ సంకల్పయాత్ర ఈనెల 26న సిద్దిపేట లోకి ప్రవేశిస్తుందని, ఈ యాత్రను దిగ్విజయం చేయాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఈ యాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు సిద్దిపేట పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తాకు యాత్ర చేరుకుంటుందని, అక్కడి నుండి పాత బస్టాండ్ మీదుగా శివాజీ చౌక్ వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు శివాజీ చౌక్ వద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు.

గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కవిత వెల్లడి

నవ తెలంగాణ - సిద్దిపేట

గ్రూప్ 1,2,3,4, ఎస్ ఎస్ ఎస్ సి , ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్, ఎస్సై, కానిస్టేబుల్, రాష్ట్ర, కేంద్ర స్థాయి ఉద్యోగాల కొరకు టీఎస్ఎస్ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా ఐదు నెలల పాటు ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కవిత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ మార్చి 6 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మార్చి 7 నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 10న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా 75 శాతం ఎస్సీలకు,15 శాతం బీసీలకు ,10 శాతం ఎస్టీలకు, ఇందులో 33 శాతం మహిళలకు, ఐదు శాతం అంగవైకల్యం కలవారికి సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. మార్చి 18 నుంచి ఐదు నెలల పాటు తరగతులు జరుగుతాయని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదవ తరగతి,డిగ్రీ, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలతో ఆన్లైన్లో ష్కష్.ంర్బసఎఙటీష్శ్రీవ.ఝీ.ఱఅలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం ఫోన్ నెంబర్ 9182220112 లో సంప్రదించాలని తెలిపారు.

గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా



నవతెలంగాణ -మిరుదొడ్డి

గ్రామాభివద్ధి ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తారని మాజీ సర్పంచ్ బక్కి భాగ్య లక్ష్మి అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి పూర్తయిన క్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంని శాలుగా కప్పి సన్మానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి కార్యకర్త గ్రామస్థాయి సిబ్బంది కృషి ఎంతో ఉంటుందని తెలిపారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని అన్నారు. సేవ చేయడంతో మానవ మనుగడకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శి అశోక్ తో పాటు గ్రామ లోని అంగన్వాడి ఆశ వర్కర్లు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న భక్తులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర శనివారం కూడా కొనసాగింది. వనదేవతల జాతర మహెూత్సవం చివరి అంకానికి చేరడంతో మండలంలోని అయా గ్రామాల భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. దేవక్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు జెడ్పీటీసీ కనగండ్ల కవిత దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కవిత ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.

ఒత్తిడికి గురి కాకుండా చదవాలి

- గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ నిర్మల

నవతెలంగాణ-కొండపాక





ఒత్తిడికి గురికాకుండా ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తే ఎలాంటి విషయాలైనా అర్థమవుతాయని గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ నిర్మల అన్నారు. కొండపాక మండలం దుద్దెడలోని గురుకుల పాఠశాలను శనివారం ఆమె సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు. పరీక్షల కోసం చదవడం కాదని విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పరీక్షల సమయంలోనే చదివి ఒత్తిడికి గురికాకుండా ప్రతిరోజు ప్రాక్టీస్ మొదటి నుంచి అలవాటు చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టి కష్టపడి చదివి మంచి ఫలితాలు తెచ్చుకోవాలన్నారు. అనంతరం మానకొండూరు నియోజకవర్గం అన్నారం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త కిష్టారెడ్డి సహకారంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన నీటి శుద్ధికరణ ప్లాంటును ఆమె ప్రారంభించారు. దాతల సహకారానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అన్ని ప్రభుత్వం పైనే ఆధారపడకుండా దాతల సహకారంతో సౌకర్యాలు కల్పించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహ చారి, గురుకుల పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు చిట్యాల నర్సింలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె వైద్య బందం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రంజిత్ కుమార్, శ్వేత విద్యార్థులకు పరీక్షలు చేశారు. రక్తహీనత గుర్తింపు కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్‌గా మిక్కిలి లేని మను చౌదరి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



నూతనంగా జిల్లా కలెక్టర్‌గా నియమించబడిన మిక్కిలినేని మను చౌదరి శనివారం ఉదయం 11:40 నిమిషాలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కుటుంబ సమేతంగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ నుండి 11:40 నిముషాలకు జిల్లా కలెక్టర్‌గా మిక్కిలినేని మనుచౌదరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బంది. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ముఖ్య పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే జిల్లా కలెక్టర్ గా తన ప్రధానమైన లక్ష్యమని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వాటి త్వరగా పరిష్కరించుటకు సంబంధిత జిల్లా అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన మోటివేషన్ ఇప్పించి కార్పొరేట్ స్థాయికి మించి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి భూకబ్జాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి కృషి చేస్తే యువత విజయాలను సాధిస్తారు అని తెలిపారు.

యువకుడి మరణానికి కారణమైన వారిపై అట్రాసిటికేసు నమోదు చేయాలి



నవతెలంగాణ- గజ్వేల్ : కులాంతార వివాహం చేసుకున్న యువకుడి మరణానికి కారణమైన నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, ప్రధాన కార్యదర్శి వేణు డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ మండలం దాతర్‌పల్లి గ్రామంలో బాధిత దళిత యువతిని, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎగొండ స్వామి మాట్లాడుతూ జగదేవ్ పూర్ మండల్ బిజి వెంకటా పూర్ గ్రామానికి చెందిన నాగపూరి నితీన్ గజ్వేల్ మండల్ మండల్ దాతర్ పల్లి గ్రామానికి చెందిన దళిత అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నాడని అతనిపై కక్షసాధింపు బాగంగా అతను పని చేస్తున్న గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ రోడ్డులో గల హెచ్‌పి పెట్రోల్ బంక్ యాజమాని సైమన్ డబ్బులు తీశారని అపనిందలు వేసినట్లు వారు తెలిపారు. నితీన్ మారణానికి కారణమైన పెట్రోల్ బంక్ యాజమాని సైమన్‌పై అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ బంక్ యాజమానిపై కేసు నమోదు చేయాలని దళిత అమ్మాయి కేసు పెట్టి 13 రోజులు గడుస్తున్న నేటికి కేసు కాలేదన్నారు.

ఉన్నత ఫలితాలు సాధించాలి : మిరుదొడ్డి పరశురాం

నవతెలంగాణ-మిరు దొడ్డి



కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని మిరుదొడ్డి ఎస్సై పరశురాం అన్నారు శనివారం మిరు దొడ్డి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక పరీక్షల హాల్ టికెట్స్ అందజేస్తూ విద్యార్థులకు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు, కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలకు కష్టపడి చదివి స్టేట్ లెవెల్ ర్యాంకులు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తగు సూచనలు అందించారు.

కంకర వేశారు..బీటీ మరిచారు ..!

- బీటీ నిర్మాణం చేపట్టాలని బీఎస్పీ విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రం నుండి చీలాపూర్ పల్లి,చీలాపూర్ గ్రామాల మీదుగా రేగులపల్లి గ్రామ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులపై అయా గ్రామాలకు చెందిన పలువురు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు.కంకర వేశారు.. బీటీ నిర్మాణం మర్చిపోయారని అయా గ్రామాల గ్రామస్తులు వాపోయారు. గత రెండేళ్లుగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కంకర రోడ్డుపై వాహనాదారులు ప్రమాదాల బారిన పడుతున్నామని అవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుత్తెదారుడిపై తగు చర్యలు తీసుకుని బీటీ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు విజ్ఞప్తి చేశారు.

డిబిఎఫ్ నేత పి.శంకర్ కు కర్ణాటక ప్రభుత్వ ఆహ్వానం

నవతెలంగాణ-మిరుదొడ్డి



దళితుల హక్కుల పరిరక్షణ కు నిరంతరం పాటుపడుతున్న మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి గ్రామానికి చెందిన దళిత బహుజమ ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌కు కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పంపింది. కర్నాట రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హెచ్ సి మహదేవప్ప ఆహ్వానాన్ని పంపించారు. గత రెండు రోజులుగా కర్నాటక ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగం దేశ ఐక్యత సదస్సు కు రావాలని కోరినట్లు శంకర్ తెలిపారు. కర్నాటక ప్రభుత్వం ఆహ్వానం అందించడం అనందంగా ఉందని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

పందిళ్ళ అభివృద్ధికి రూ. 20 లక్షలు మంజూరు

- సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామ అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ లో రూ 20 లక్షల రూపాయలను బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేసినట్లు టిపిసిసి నాయకులు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య తెలిపారు. శనివారం పందిళ్ళ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులకు కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోడేటి రమేష్, కుచనపల్లి మాజీ సర్పంచ్ మడప జైపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, మాదాటి వెంకటరెడ్డి కుమారస్వామి భాస్కర్‌రెడ్డి వెల్దండిసత్యనారాయణ మామిడి రాజు కర్ర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి ప్రజల ఆశ నెరవేరేనా ..?

- ఆశలు రేకెత్తించిన మళ్లీ జిల్లాల పునర్విభజన అంశం
- టీపీసీసీ అధ్యక్షుల హామీలపై ఎదురుచూపులు
- ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు పరచాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి



ఎన్నో ఎండ్లుగా కరీంనగర్ జిల్లాలో కొనసాగిన బెజ్జంకి మండలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన జిల్లాల పునర్విభజనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో కలిపింది.దీంతో విద్య,వైద్యం,ఉపాధి రవాణలో మండల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు బాహటంగానే చెబుతున్నారు.కరీంనగర్ జిల్లా నుండి విడదీసి సిద్దిపేట జిల్లాలో కలిసినా నేటికి మండల ప్రజలు కరీంనగర్ జిల్లాతో ఉన్న అనుబంధాన్ని విడువలేకపోతున్నారు. వైద్యం కోసం మండల ప్రజలు పూర్వపు కరీంనగర్ జిల్లానే ఆశ్రయిస్తున్నారు. అయితే విద్య, ఉపాధిలో స్థానికేతరులుగా మారడంతో ఉన్నత చదువులు చదివిన యువతకు సింగరేణి వంటి సంస్థల్లో స్థానికేతరులుగా మారడం ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. నాటి నుండి నేటి వరకు జిల్లా కేంద్రం నుండి రవాణ సౌకర్యాల్లేక మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటునే ఉన్నారు.

సన్నగిల్లుతున్న ఆశలు..

డిసెంబర్ 23,2023న మానకొండూర్ నియోజకవర్గం లోని తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ గేట్ అవరణం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ విజయభేరి ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు.టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని ప్రజలకు హామీనిచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాల పునర్విభజన అంశం చర్చకు రాకపోవడంతో మండల ప్రజల ఆశలు సన్నగిల్లుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చుతారా? గత ప్రభుత్వం వలే ఈ ప్రభుత్వం హామీలకే పరిమితం చేస్తారా? అనే సందిగ్దంలో పలువురు ఉన్నారు. ఇప్పటికైనా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ చూపి మండలాన్ని తిరిగి కలిపే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లాల పునర్విభజనకు ముందు బెజ్జంకి మండల ప్రజలు ఆనందంగా ఉన్నారు. అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున లేవడం..నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటవ్వడం..తదనంతరం పరిపాలన అధికారం చేపట్టిన అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరునా జిల్లాల పునర్విభజన చేపట్టడంతో మండల ప్రజలకు విద్య,వైద్యం, రవాణ, స్థానికతలో పుట్టెడు సమస్యలు ఉత్పన్నమయ్యాయి. పునర్విభజన నాటి నుండి నేటి వరకు మండల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఏనాటికైనా తిరిగి కరీంనగర్ జిల్లాలో మళ్లీ కలువకపోతమా? అనే ఆశతో మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలనాధికారం చేపట్టిన అనంతరం బెజ్జంకి మండలాన్ని తిరిగి యథావిధిగా కరీంనగర్ జిల్లాలో కలిపి తీరుతామని టీపీసీసీ అధ్యక్షుడు హామీ ఇవ్వడం.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలన అధికారం చేపట్టడం మండల ప్రజల్లో నూతన ఆశలు రెకెత్తాయి. టీపీసీసీ అధ్యక్షులు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేసి తమ కరీంనగర్ జిల్లా స్వప్నాన్ని నెరవేర్చాలని మండలంలోని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

అవిశ్వాసంపై రెండోసారి వినతి

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఆసక్తికర రాజకీయం
- కాంగ్రెస్ చేతిని అందుకునేందుకు కౌన్సిల్ సభ్యుల ప్రయత్నమా?



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఆసక్తికరమైన రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయి. ఓ పక్క బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగా మరోపక్క మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళిపై అవిశ్వాసం పెట్టేందుకు రెండోసారి జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. గతేడాది ఫిబ్రవరి 8న తాము ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని తిరిగి అమలు చేయాలని కోరుతూ మరోసారి జిల్లా అదనపు కలెక్టర్ గరేమా ఆగర్వాల్‌కు అసంతృప్త కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు.. బడ్జెట్ సమావేశాలకు 20 మందిలో కేవలం ఆరుగురు మాత్రమే మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. అయితే కోరం లేదని మొదటి రోజు వాయిదా వేశారు. మొదటి రోజు సమావేశానికి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు రహీముద్దీన్, గోపాల్ రెడ్డి, తలకొక్కుల భాగ్యలక్ష్మి, ఉప్పల మెట్టయ్యతో పాటు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ గరేమ అగర్వాల్ హాజరయ్యారు. సభ్యులు లేకపోవడంతో బడ్జెట్ సమావేశం వాయిదా వేస్తున్నట్టు ప్రకటించి వెళ్లిపోయారు. రెండవ రోజు అదే ఆరుగురు సభ్యులు రాగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదించారు.

పాలకవర్గంలో విభేదాలు

గత సంవత్సరం కాలంగా మున్సిపల్ పాలకవర్గంలో సభ్యుల మధ్య విభేదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా చైర్మన్‌కు మద్దతుగా ఉండే మొదటి వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్‌లో ఏ కార్యక్రమం జరిగినా ఈ ఇద్దరు కౌన్సిల్ సభ్యులు చైర్మన్ వెంబడి ఉండేవారు. బడ్జెట్ సమావేశాలకు ఒకటి రెండు రోజుల ముందే ఈ ముగ్గురు సమావేశం అయినట్టు తెలిసింది. అయితే అవిశ్వాస పత్రంపై ఆ ఇద్దరి సంతకాలు ఉండటం గమనార్హం. ఒకవేళ అవిశ్వాసానికి తేదీ ప్రకటిస్తే కండువాలు మారే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

కౌన్సిలర్లతో హరీశ్‌రావు సమావేశం..

మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఫారెస్ట్ మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి కౌన్సిల్ సభ్యులతో మాట్లాడుతున్నట్టు తెలిసింది. తమ సమస్యలు పరిష్కరించడం లేదని కౌన్సిల్ సభ్యులు వారితో మొరపెట్టుకున్నట్టు తెలిసింది. అందుకే మరోసారి అవిశ్వాస పత్రాన్ని అందించినట్టు వారు తెలిపినట్లు పలువురు కౌన్సిల్ సభ్యులు చెప్తున్నారు.

తరచూ వివాదాలు..

నాలుగేండ్ల పదవీ కాలం పూర్తిచేసుకున్న పాలకవర్గంలో తరచూ వివాదాలు కొనసాగుతున్నాయి. 20 మంది సభ్యుల్లో 14 మంది బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు.. అర్చన, వరలక్ష్మి, దుంబాల లక్ష్మి, విద్యారాణి, రహీమ్, చందన ఇండిపెండెంట్లు, షహనాజ్ కాంగ్రెస్ నుంచి గెలుపొందగా వారు కూడా గతంలో ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అయినా వారిలో సఖ్యత కుదరడం లేదు.

చైర్మెన్ వైఖరిపై ఆగ్రహం

చైర్మన్ ఎన్సీ రాజమౌళిపై పలువురు కౌన్సిలర్లు విమర్శలు చేస్తూనే ఉన్నారు. 2022 ఫిబ్రవరి 28న పాలకవర్గం సమావేశం తర్వాత బయటకు వచ్చిన మహిళా కౌన్సిలర్లు చైర్మన్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బహిరంగా ఆరోపించడం అప్పట్లో కలకలం రేపింది. ట్రీ గార్డ్స్, మొక్కలకు నీళ్ల పోసినట్లు లెక్కలు చూపి డబ్బులు తీసుకున్నట్టు కౌన్సిల్ సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని. చేతివాటం అందనిదే అనుమతులు రావడం లేదని ఆరోపించారు. నెలవారీగా సమావేశాల్లో వివిధ రంగాలకు ఖర్చుచేస్తున్న బడ్జెట్ వివరాలను తమకు ఇవ్వాలని కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నా లెక్కలు చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వార్డులో కౌన్సిల్ సభ్యులకు తెలియకుండానే ఇంటి నిర్మాణ అనుమతులు, నల్లా కలెక్షన్లు కు అనుమతి ఇచ్చి స్థానిక కౌన్సిలర్ సభ్యులను అవమాన పరుస్తున్నట్టు పార్టీ అధిష్టానం దృష్టికి కౌన్సిల్ సభ్యులు తీసుకుపోయినట్టు చేసింది. 20 మంది కౌన్సిలర్లలో 14 మంది మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి పై అవిశ్వాసం పెట్టాలని లక్ష్యంతో ఉన్నారు. గత సంవత్సరం ఫిబ్రవరి 8న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కు వారంతా అవిశ్వాస తీర్మానాన్ని అందజేసారు. వివిధ కారణాల వల్ల అది ఆగిపోయింది. అయితే దానిని ఇప్పుడు కొనసాగించాలని, బల నిరూపణకు సమయం ఇవ్వాలని కోరుతూ అసంతృప్త కౌన్సిలర్లు బుధవారం అదనపు కలెక్టర్ గరమా అగర్వాల్‌ను కోరారు. వారిలో అల్వాల బాలేశ్, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, కూరాకులు శ్రీనివాస్, బాలమణి, రజిత, శీర్ల శ్యామల, వరలక్ష్మి ఉన్నారు.

మున్సిపల్ సమావేశానికి 14 మంది దూరం

మున్సిపల్ కార్యాలయంలో గురువారం రెండోసారి నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి 14 మంది కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. కోరం నిండాలంటే ఏడుగురు సభ్యులు అవసరం ఉంటుంది. ఇందులో ప్రజ్ఞాపూర్ కు చెందిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ అర్చన సమావేశానికి రాకుండా మిగతా సభ్యులు తమ తమ అభిప్రాయాలను ఆమెతో పంచుకున్నారు. దీంతో ఆమె సమావేశానికి హాజరు కాలేదు. ఇది ఇలా ఉండగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ 18 కోట్ల ఆరు లక్షలతో ప్రవేశపెట్టారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ గోల్కొండ నరసయ్య తదితరులు పాల్గొని బడ్జెట్ ఆమోదం తెలిపారు. కాగా కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో జరుగుతున్న రాజకీయ వాతావరణాన్ని అంచనా వేస్తున్నారు. అవిశ్వాసానికి సమయాన్ని ప్రకటిస్తే దాన్ని కాంగ్రెస్ అంగీకరిస్తుందా? అవిశ్వాసం డేటు ఇవ్వకుండా సూచన సలహాలు ఏమైనా చేస్తుందా? అనేది గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణంలో ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి. అవిశ్వాసం డేటు ఇస్తే అధికార పార్టీ వైపు వెళ్తారా? లేదా భారత రాష్ట్ర సమితి పార్టీలోనే కొనసాగుతారా? అనేది చర్చ జరుగుతుంది.

మహ్మదాపూర్‌లో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

- రూ.35 లక్షల విలువ చేసే 1450 కేజీల నకిలీ పత్తి విత్తనాల సీజ్, ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్





హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ముక్కెర మల్లయ్య ఇంటిలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ సిబ్బందితో కలిసి నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు హుస్నాబాద్ ఎస్ఐ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా వేలేరు గ్రామానికి చెందిన పిండి సురేష్ ,గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సతీష్ మహమ్మద్ పూర్ గ్రామంలో ఎలాంటి అనుమతి, ఎలాంటి కంపెనీ ప్యాకింగ్ లేకుండా 50 కేజీల బ్యాగులలో 29 సంచులను 1450 కేజీల నకిలీ పత్తి విత్తనాలను నిల్వ ఉంచారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, మండలాలలోని గ్రామాల రైతులకు మరి ఇతర జిల్లాలలో రైతులకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. సమాచారం మేరకు నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని హుస్నాబాద్ అగ్రికల్చర్ అధికారి ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నకిలీ విత్తనాలపై పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ఏ షాపులో కొన్నా తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలి

- మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరం.
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రతి ఒక్కరూ రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. శనివారం గజ్వేల్ ఇందిరాపార్క్ వద్ద వాహనదారులకు, ప్రజలకు, వ్యాపారస్తులకు, ప్రయాణికులకు, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం,చట్ట ప్రకారం నేరమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, త్రిబుల్ రైడింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు. పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం వాహనదారులకు, ప్రయాణికులకు, ప్రజలకు, చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ, సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలన్నారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దన్నారు. జరిమానా వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కోనాయిపల్లిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయి. ఈ నెల 21నుండి ప్రారంభమైన ద్వితీయ బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా నిత్యహెూమం, మహాపూర్ణాహుతి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజారులు, ఎంపీటీసీ నిమ్మ రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వామీజీకి రూ.3 వేల అందజేత



నవతెలంగాణ -కొండపాక: గంగోత్రి నుంచి రామే శ్వరం వరకు సాష్టాంగ నమస్కారం చేస్తూ యాత్ర చేపట్టిన రాజగిరి మహదేవ్ అనే సాధువుకు కుకునూ రుపల్లిలో గ్రామస్తులు శనివారం స్వాగతం పలికారు. సాధువులు పూలమాలలతో శాలువాతో సత్కరించి పండ్లు, మూడు వేల రూపాయల నగదును అందజేశా రు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, ఆర్యవైశ్య మహసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, విశ్వహిందూ పరిషత్ జిల్లా బాధ్యులు వాసవి క్లబ్ ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు ఉప్పల రాజు, కుకునూరు పల్లి బిజెపి కార్యకర్త దొంతి సత్తయ్య ఆర్య వైశ్య సంఘ సభ్యులు నాగరాజు సంతోష్ పాల్గొన్నారు